
నవభూమి పాలమూరు అనుబంధం

20 జనవరి,2025 సోమవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in

# ప్రచారానికే ప్రారంభోత్సవాలా?



**గోపాల్‌పేట, నవభూమి:–** మండలంలోని ఏదుట్లలో రూ.కోటీ 96లక్షలతో నూతనంగా ని ర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఈ నెల 9వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి అట్టహాసంగా ప్రారంభించా రు. కాగా, నాటి నుంచి నేటి వరకు విద్యుత్ సరఫరా చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం గ్రామస్తులు, రైతులు విద్యుత్ ఉపకేంద్రం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో వోల్టేజీ సమస్య ను అధిగమించేందుకు కేసీఆర్ సర్కారులో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి ని రంజన్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరు చేయించి పనులు కూడా పూర్తి చేయించారన్నారు.ఎన్నికల కోడ్ కారణం గా ప్రారంభానికి నోచుకోకపోవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 9వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించి నేటి వరకు గ్రామానికి విద్యుత్ సరఫరా చేయకపోవడమేమిటని ప్ర శ్నించారు. లో వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రానున్నది వేసవి కావడంతో మరింత ఇబ్బందులు తలెత్తుతాయని ఆ వేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ హర్షవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా, విద్యుత్ ఉపకేంద్రం నిర్మించిన కాంట్రాక్టర్ తమకు అప్పగించలేదని, ఇందుకు సంబంధించి పేపర్ వర్క్ చేయాల్సి ఉందన్నారు. ఆపరేటర్లు కూడా అలాట్ కాలేదని, ఇవి పూర్తయితే సోమ, మంగళవారం విద్యుత్ ఉప కేంద్రం ద్వా రా గ్రామానికి విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలరాజు, రేవల్లి మండలాధ్యక్షుడు రఘురామారావు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్, మాజీ వైస్ ఎం పీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శ్రీనివాసు లు, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నాయకులు ఎండీ మతీన్, గోపాల్, వడ్డె గోపా ల్, రైతులు కిషన్‌రావు, ధర్మయ్య, వెంకటేశ్వర్‌రావు, చల్మారెడ్డి, బాలకిష్టయ్య, శ్రీను, బంగారయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, శ్రీశైలం, గౌరయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

### ఎల్లూరులో కాకతీయ కాలపు అరుదైన

# వీరగల్లు శిల్పం



**నాగర్‌కర్నూలు నవభూమి:–** నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామంలో కాకతీయుల కాలంనాటి అ రుదైన వీరగల్లును శనివారం గుర్తించి నట్లు పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈమని శివ నాగిరెడ్డి వెల్లడించారు. వెన్నెల సాహిత్య అకాడమీ సభ్యులు ముచ్చర్ల దినకర్, చరిత్ర పరిశోధకుడు కొత్త తె లంగాణ చరిత్ర బృందం సభ్యుడు బైరోజు శ్యామ్ సుందర్‌లతో కలిసి ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యాల యంలోని బాపూజీ భవన్‌లో ఉన్న నల్ల శానపురాతిపై నలువైపులా శిల్పాలతో చెక్కిన వీరగల్లును శనివారం వారు సందర్శించినట్లు శివనాగిరెడ్డి తెలిపారు. ఒకవైపు చెన్న కేశవుడు, రెండు, మూడో వైపు యుద్ధ దృశ్యాలు, నాలుగో వైపు ఒక స్త్రీ ఆత్మహసి దృశ్యంతో కాకతీయ కాలపు మన విధానానికి అద్దం పడుతున్న శిల్పం ఉన్నట్లు చెప్పారు. ఇది నాగర్‌కర్నూల్ జిల్లాలో అరుదైనదని తెలిపారు. చారిత్రక ప్రాధాన్యం గల ఈ వీరగల్లును ఎత్తయిన పీఠంపై నిలబెట్టి చారిత్రక వివరాల బోర్డును ఏర్పాటు చేసి కాపాడుకోవాలని గ్రామస్థులకు నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురంలో నాలుగు వందల సంవత్సరాల క్రితం నిర్మిం చిన శివాలయాన్ని ఆయన పరిశీలించారు. విజయనగర వాస్తు శిల్పశైలిలో ఈ శివాల యాన్ని నిర్మించారని, ఆలయ గోడలపై అనేక శిల్పాలు ఆకర్షణీయంగా ఉన్నాయన్నా రు. ఈ ఆలయాన్ని పున రుద్ధరించడం అవసరం అన్నారు. కార్యక్రమంలో స్థానికుడు సురగౌని కృష్ణయ్య గౌడ్, సాయి కిరణ్, అద్దంకి రవీంద్ర పాల్గొన్నారు.

### భూముల వివరాలు

# పక్కాగా ఉండాలి

**అయిజ నవభూమి:–** ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకానికి భూముల వివరాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదే శించారు. శనివారం పట్టణం లోని కొన్ని ప్రైవేట్ వెంచర్‌లను పరిశీలించారు. చాలా భూములను వెంచర్‌లుగా మార్చి ప్లాట్లు విక్రయించినా ఇంకా రెవెన్యూ రి కార్డుల్లో సాగుభూమిగా నమోదై ఉన్నాయని గుర్తు చేశారు. అటువంటి భూములను రెవె న్యూ అధికారులు గుర్తించి వాస్తవంగా ఉన్న సాగుభూములనే రికార్డులో నమోదు చేయాల ని అధికారులను ఆదేశించారు. అనంతరం త హసీల్దార్ కార్యాలయంలో వివిధ రకాలైన భూ రికార్డులను పరిశీలించారు. రైతు భరోసా పథకానికి నాలా కన్వర్షన్, భూసేకరణ, లేఅవుట్, వ్యవసాయ యోగ్యంలేని భూములను సర్వే నెంబర్ల వారీగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని కిష్టాపురంలో రేషన్ కార్డుల దరఖాస్తుల సర్వే పరిశీలించారు. వాస్తవంగా రేషన్ కార్డులు లేనివారి వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించా రు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో వెంకటయ్య ఇతర అధికారులు ఉన్నారు.వ్యవసాయేతర భూముల పరిశీలన ఇటిక్యాల: రైతు భరోసా పథకం అమలుకు వ్యవసాయేతర భూములను శనివారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ భూముల వివరాలు సిద్ధం చేయా లన్నారు. వ్యవసాయ అధికారి రవికుమార్, ఆర్ఐ భీంసేనరావు, ఏఈవోలు పాల్గొన్నారు.





## ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

# టిపిఎల్-3 టోర్నమెంట్ విజేతలని సన్మానించిన పెరుమాండ్ల సురేష్



**తలకొండపల్లి,జనవరి 19,నవభూమి:-** ఎస్సై శ్రీకాంత్ సార్ సమక్షంలో -3 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన కెప్టెన్ సందీప్ టీంని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ %దీ,జుఃు% శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది.తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది ఇందులోభాగంగా 8జట్లు పాల్గొని లీగ్ దశ నుండిహెూరాహెూరీగా తలపడిచివరకు ఫైనల్లోసందీప్ వర్సెస్ శ్రీనుటీం తలపడడం జరిగిందిక్రికెట్ పోరులోభాగంగా నువ్వానేనా అన్నట్టు సాగినఫైనల్ మ్యాచ్ క్రికెట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే విధంగాతమఆటను కనబరిచినాచివరకు సందీప్ టీం ఫైనల్లో విన్నర్స్ గా శ్రీనుటీమ్ రన్నర్స్ గా నిలవడంజరిగిందిఆటల్లో గెలుపోటములుసహజంకనుక ఎలాంటిద్వేషాలు చూపకుండా ప్రతిఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలనికోరుతూ మనలోఉన్న క్రీడనైపుణ్యాలు ఆటలాడడం ద్వారానే తెలుస్తుంది ఆటలాడడంద్వారా మానసికంగా బలంగాదృఢంగా తయారవడంతో పాటుశారీరాకృతిని మెరుగుపరుచుకోవచ్చు కావున ప్రతిఒక్క క్రీడాకారుడు క్రీడస్ఫూర్తిని నేటి సమాజానికి చాటిచెప్పే విధంగా మీటాలెంట్ ని బయటపెట్టాలని కోరుతూ విన్నర్స్%డ%రన్నర్స్ టీంలకు కంగ్రాట్యులేషన్స్ తెలియజేయడం జరిగింది క్రీడాకారులునాయకులు

# నవోదయ పరీక్షకు 966 మంది హాజరు

**వనపర్తి నవభూమి:-** వనపర్తి జిల్లాలో శనివారం నవోదయ పరీక్ష ప్రశాం తంగా ముగిసింది. జిల్లాలో మొ త్తం 1,045 మంది విద్యార్థులు పరీ క్షకు హాజరు కావాల్సి ఉండగా.. 966 మంది హాజరై, 79 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష ఉదయం 11:30 నుంచి మధ్యా హ్నం 1:30 నిమిషాలకు ముగిసిం ది. జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థు లు పరీక్ష కేంద్రాల వద్దకు 11 గంటల వరకు చే రుకున్నారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుం డా హాల్‌టికెట్ నెంబర్లను పరీక్ష కేంద్రాల వద్ద బ్లాక్ బోర్డుపై ఏర్పాటు చేశారు. కేంద్రాలను ఎ ప్పటికప్పుడు డీఈవో అబ్దుల్ ఘని, పరీక్షల ని ర్వహణ అధికారి గణేష్ కుమార్ పర్యవేక్షణ చేశారు.

# ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని

## ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

- కుప్పగండ్ల గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- రూ.3,00,000/ లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్
- టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి










**కల్వకుర్తి,జనవరి 19,నవభూమి:-** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి.కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారాతెలుసుకొని స్పందించిన రాఘవేందర్ రెడ్డి,తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.3,00,000/-(మూడు లక్షలతో) నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఈరోజు ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా.టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ,కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని,గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పదొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని,ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్ లో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూ.కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి పదిహేను రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డి కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు , మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు , యువకులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సీఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి,జనవరి 19,నవభూమి :-** కల్వకుర్తి మున్సిపాలిటీ హనుమాన్ నగర్ లోనిశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు,నిర్మాణంలో ఉన్నశ్రీ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ సభ్యులు మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,మాజీ కౌన్సిలర్ దేవర్ల జగదీష్, శాలివాహన సంఘం అధ్యక్షుడు నర్సింహా,రాజశేఖర్, శ్రీనివాసులు, బాలసాయిలు,లక్ష్మయ్య, బాలగౌడ్, హరీష్, మహేష్, కుమార్, సంతోష్,బాలస్వామి, రాములు శాలివాహన సంఘం సభ్యులు, మహిళలలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





